# ఎయిమ్స్‌లో కోవిడ్-19 టెస్టులు

**నవతెలంగాణ-బీబీనగర్**

బీబీనగర్‌లోని రంగాపురం ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలో కోవిడ్- 19 ర్యాపిడ్ టెస్టులను మంగళవారం నుండి ప్రారంభించినట్టు ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. పరీక్ష కోసం ఒక రోజు ముందుగానే ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎయిమ్స్ హెల్ప్ లైన్ 08685-295050కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. టెస్టు కోసం వచ్చేటప్పుడు ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. టెస్టులు సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. రోజుకు 50 మందికి మాత్రమే పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.



కోవిడ్-19 పరీక్షలు చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ
Wed, 16 September 2020
https://epaper.navatelangana

# ఎయిమ్స్‌లో కరోనా పరీక్ష కేంద్రం ప్రారంభం

బీబీనగర్ : బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించినట్టు ఎయిమ్స్ డైరెక్టర్ వికా స్ భాటియా తెలిపారు. అందుబాటులోకి తెచ్చిన ఈ కేంద్రంలో సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు రోజుకు 50 టెస్టులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టెస్టుల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 08685295050ను సంప్రదించాలని, ఆధార్‌కార్డు తో సెంటర్‌కు రావాలని కోరారు.

సాక్షి
SAKSHI TELANGANA DAILY
Wed, 16 September 2020
https://epaper.sakshi.com/c/549